www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
20 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక




## రావి ఆకుపై విశాలభారతి లోగో

రావి ఆకుపై విశాల భారతి లోగో గీసిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివ కుమార్..



## మత్తు పదార్థాలు రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

నిషేధిత మత్తు పదార్థాలు రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను డీటీఎఫ్, శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వారివద్ద నుంచి రూ.8 లక్షల విలువైన మత్తుపదార్థాలు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

3



## మా మద్దతు ఎల్లప్పుడూ సుధీర్ రెడ్డికే

- ఎమ్మెల్యే 'దేవి రెడ్డి' కి హామీ ఇచ్చిన 'హరిణి వనస్థలి' వాకర్స్
- మార్నింగ్ వాక్‌లో పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వాకర్లు

3



## ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి సెంట్రింగ్
- యూనియన్ నాయకుల మద్దతు

4



- నేను పార్టీలు మారలేను..పదవి కోసం తాపత్రయం పడలేను
- మీ ముందుకొస్తున్న.. ఆశీర్వదించండి
- పటాన్ చెరు గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే
- కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్

## బీఆర్ఎస్ వంద కోట్లు ఖర్చు పెట్టినా

# గెలిచేది కాంగ్రెస్సే..

### పటాన్ చెరు ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీతోనే మేలు జరిగింది

**పటాన్ చెరు-విశాలభారతి:** జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి వంద కోట్లు ఖర్చు పెట్టినా గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అని కాంగ్రెస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రామచంద్రాపురంలోని సండే మార్కెట్ వద్ద 112 డివిజన్ ఈశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కార్డు పోస్టర్ ను ఆవిష్కరించి, గ్యారంటీ హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టి పార్టీలో లాక్కున్నారని ఆరోపించారు. తాను మాత్రం పార్టీలు మారకుండా ఎన్నడూ పదవి కోసం తాపత్రయం పడలేదని స్పష్టం చేశారు. అన్ని వర్గాలకు, పటాన్ చెరు ప్రాంతానికి మేలు చేసింది కాంగ్రెస్ పార్టీయే అని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలు విస్తరణలో భాగంగా గూడు కోల్పోయిన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బిహెచ్ఇఎల్, ఒడిఎఫ్, బిడిఎల్ వంటి పరిశ్రమలు వచ్చాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఒరగబెట్టిందేమి లేదన్నారు. మిమ్మల్ని నమ్మి.. మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. నవంబర్ 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాట శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, 111 డివిజన్

..మిగతా 2 లో

## ఏసీబీ కి చిక్కిన టౌన్ ప్లానింగ్ అధికారిని



**హయత్ నగర్ ,విశాలభారతి:** నగరం విస్తారిస్తూ విశ్వ నగరం గా మారుతుందని పలు వేదికల్లో గొప్పలు చెప్పతూ మైక్ లో ఊదరకొడుతారు..గత కొన్నేళ్ల క్రితం మునిసిపల్ ఐ టీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గ్రామ పంచాయతీ స్థాయి నుంచి అర్బన్ లో ఉండే జీ హెచ్ ఎంసీ వరకు ఎలాంటి అవినీతి ఆరోపణలు వస్తే ఉపేక్షించేది లేదంటూ, సామాన్యుడు రూపాయి రూపాయి కూడబెట్టి సొంత ఇంటి కళ నిజం కోసం నిర్మాణ అనుమతి కోసం అర్జీ పెట్టుకుంటే పక్షం రోజుల్లో అనుమతి మంజూరు చేయాలని కొత్త చట్టం చేశారు కేటీఆర్. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా అధికారుల్లో ఆశ చావక అర్థం లేని కొరివి పెడుతున్న అమాయకులను బెదిరిస్తు వాళ్ళు ఆశించింది ఇచ్చే వరకు చుక్కలుచుపుతున్నారు.ఈ నేపథ్యంలో హయత్నగర్ జీహెచ్ ఎంసీ పరిధిలో

..మిగతా 3 లో



## 119 సీట్లలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ పోటీ

### శేరిలింగంపల్లి అభ్యర్థిగా తుడుం అనిల్ కుమార్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎంసిపిఐ (యు) అభ్యర్థిగా కార్మిక నేత,ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు,అఖిల భారత కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షులు,కామ్రేడ్ తుడుం అనిల్ కుమార్ ను అసెంబ్లీ ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ఎంసిపిఐ (యు) అభ్యర్థిగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బి ఎల్ ఎఫ్ చైర్మన్ నల్లా సూర్య ప్రకాష్,ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల

..మిగతా 2 లో

## 'కాంగ్రెస్‌కే దిక్కులేదు... ఇక గ్యారంటీలా?'

**తుర్కయంజాల్, విశాలభారతి:** కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీలు దేవుడెరుగు కానీ... మొదట వారికే గ్యారంటీ లేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా

..మిగతా 2 లో



vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
శుక్రవారం, 20 అక్టోబర్ 2023 హైదరాబాద్





# బీఆర్ఎస్ వంద కోట్లు ఖర్చు పెట్టినా గెలిచేది కాంగ్రెస్సే..

- పటాన్ చెరు ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీతోనే మేలు జరిగింది
- నేను పార్టీలు మారలేను..పదవి కోసం తాపత్రయం పడలేను
- మీ ముందుకొస్తున్న.. ఆశీర్వదించండి
- పటన్ చెరు గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే
- కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరువిశాలభారతి:** జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి వంద కోట్లు ఖర్చు పెట్టినా గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అని కాంగ్రెస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రామచంద్రాపురంలోని సండే మార్కెట్ వద్ద 112 డివిజన్ ఈశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కార్డు పోస్టర్ ను ఆవిష్కరించి, గ్యారంటీ హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే [illegible] స్థానిక నాయకులను, కార్యకర్తలను [illegible] పెట్టి పార్టీలో లాక్కున్నారని ఆరోపించారు. తాను మాత్రం పార్టీలు మారకుండా ఎన్నడూ పదవి కోసం తాపత్రయం పడలేదని స్పష్టం చేశారు. అన్ని వర్గాలకు, పటాన్ చెరు ప్రాంతానికి మేలు చేసింది కాంగ్రెస్ పార్టీయే అని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలు విస్తరణలో భాగంగా గూడు కోల్పోయిన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బిహెచ్ఇఎల్, ఒడిఎఫ్, బిడిఎల్ వంటి పరిశ్రమలు వచ్చాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఒరగబెట్టిందేమి లేదన్నారు. మిమ్మల్ని నమ్మి.. మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. నవంబర్ 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాట శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, 111 డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షుడు మావీన్ గౌడ్, సంగారెడ్డి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు యాదగిరి, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ వాజీద్, మండల్ ప్రెసిడెంట్ క్రిష్ణ, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, యాదగిరి, మున్సిపాలిటీ ప్రెసిడెంట్స్ సి ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, కౌన్సిలర్ ఎల్. రవీందర్, శాంతమ్మ, సారా శ్రీనివాస్ గౌడ్, సతీష్‌గౌడ్, నవీన్ గౌడ్, పీటర్, నరేష్‌ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, కావాలి నాగేష్, సామ్రాట్, నవీన్, పశ, హమీద్, తాహిర్, గిరి, హరీష్, అజర్, రాంచందర్ గౌడ్, హబీబ్, సంతోష్, జగన్, సంపత్, ఆనంద్,మహిపాల్ గౌడ్, మీరజ్, కాంగ్రెస్ పార్టీ నాయకలు, కార్యకర్తలు, కె.ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్‌కే దిక్కులేదు... ఇక గ్యారంటీలా?'




**తుర్కయంజాల్, విశాలభారతి:** కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీలు దేవుడెరుగు కానీ... మొదట వారికే గ్యారంటీ లేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరుపై బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఇబ్రహీంపట్నం ప్రజలు మూడుసార్లు సేవ చేసేందుకు అవకాశం ఇచ్చారని, మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ తిరుగులేని విధంగా అభివృద్ధి చెందుతూ, దేశానికే ఆదర్శంగా మారిందన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలోనూ లేవన్నారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎన్ని గిమ్మిక్కులకు పాల్పడినా ప్రజలు నమ్మరని అన్నారు. బీఆర్ఎస్ ఇటీవల ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అందరి మన్ననలను అందుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం ఎన్నికల ఇన్‌చార్జ్ తీగల కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, సీనియర్ నేతలు నోముల కృష్ణగౌడ్, కందాడ లక్ష్మారెడ్డి, ముత్యంరెడ్డి, జక్కా రాంరెడ్డి, కొంతం యాదిరెడ్డి, కౌన్సిలర్లు కల్యాణ్‌నాయక్, రొక్కం అనితాచంద్రశేఖర్‌రెడ్డి, స్వాతి అమరేందర్‌రెడ్డి, పుల్లగుర్రం కీర్తనా విజయానంద్‌రెడ్డి, సంగీతమోహన్‌గుప్తా, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, బొక్క రవీందర్‌రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్‌రెడ్డి, నాయకులు కొండూరు వెంకటేశ్, గుండ్ల రాజిరెడ్డి, మేతరి శంకర్, తావుల శ్రీనాథ్, కొల్లూరు నిరంజన్‌రెడ్డి, శ్యామల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# 119 సీట్లలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ పోటీ

## శేరిలింగంపల్లి అభ్యర్థిగా తుడుం అనిల్ కుమార్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎంసిపిఐ (యు) అభ్యర్థిగా కార్మిక నేత,ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు,అఖిల భారత కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షులు,కామ్రేడ్ తుడుం అనిల్ కుమార్ ను అసెంబ్లీ ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ఎంసిపిఐ (యు) అభ్యర్థిగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బి ఎల్ ఎఫ్ చైర్మన్ నల్లా సూర్య ప్రకాష్,ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ లు ప్రకటించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజనులకి రాజ్యాధికారం లక్ష్యంగా రాబోయే ఎన్నికలలో తెలంగాణలో 119 సీట్లకు బిఎల్ఎఫ్ పోటీ చేస్తున్నదని వెల్లడించారు.అందులో భాగంగానే వివిధ సామాజిక వర్గాల ప్రాతినిధ్యంతో కూడిన అభ్యర్థులను తొలి జాబితాగా తెలంగాణ ప్రజానీకం ముందు ఉంచామన్నారు.మన నీళ్లు,నిధులు,ఉద్యోగాలు లక్ష్యంగా తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన వెనుకబడిన సామాజిక వర్గాలకు రాజకీయ, ఆర్థిక,సామాజిక న్యాయం జరగలేదన్నారు.గత ప్రభుత్వల మాదిరిగానే ప్రస్తుత బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు కుల, మత,అసమానతలతో ప్రజలను కట్టడి చేసి తెలంగాణలో దోపిడీ,అవినీతికి పాల్పడ్డాయని విమర్శించారు. బిఆర్ఎస్,బిజెపి లకు కాంగ్రెస్ కూడా తోడైందని ఆరోపించారు.ఇప్పటివరకు ఏ పార్టీలు నూటికి 93 శాతంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలకు రాజకీయ,ఆర్థిక, సామాజిక,సమానత్వం చూపించలేదని,కేవలం ఆర్థిక దోపిడీకి అగ్రవర్ణాలు ఎగబడి రాజకీయంగా ఆర్థికంగా రాష్ట్రాన్ని ఏలుతున్నారని బహుజన ప్రజానీకం మాత్రం అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని చెప్పారు.వీటికి వ్యతిరేకంగా రాబోయే ఎన్నికలలో నూటికి తొంబై మూడు శాతం ఉన్న బహుజనులు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని బహుజనులకు,పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కగాదగోని రవి మాట్లాడుతూ బిజెపి ఫాసిస్టు, నియంతృత్వ విధానాలను అవలంబిస్తూనే తన ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో మనువాద భావజాలాన్ని ప్రజలచే చెప్పించి, పాలిస్తుందని,తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి అనుకూల విధానాన్ని బలపరుస్తుందని గతంలో కాంగ్రెస్ తీసుకొచ్చిన ఆర్థిక విధానాలను ప్రస్తుతం బిజెపి, బీఆర్ఎస్ లు అమలు చేస్తున్నాయని తెలియజేశారు. దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా నేడు బహుజన ప్రజానీకం బిఎల్ఎఫ్ అభ్యర్థులను గెలిపించుకొని చట్టసభలకు పంపించి రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ..ఎన్నో ఆశలు ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ ప్రజల ఆశలన్నీటిని అడియాసలు చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు జరపలేదన్నారు. వ్యవసాయ సంక్షోభం పెరిగి రైతాంగం చాలా ఇబ్బందులు పడుతున్నారని మూతపడిన పరిశ్రమలు తెరిపిస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం అవి తెరిపించకపోగా ఉన్న పరిశ్రమలు మూతపడ్డాయని,ఆరోపించారు.దళితులు,గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం భూమి పంచ లేదన్నారు. రైతుల దగ్గర నుండి భూములను బలవంతంగా ప్రభుత్వం లాక్కుంటుందన్నారు.కేజీ టు పీజీ విద్య,డబల్ బెడ్ రూం, ఇంటికో ఉద్యోగం కలగానే మిగిలిందన్నారు.కాంటాక్ట్ వర్కర్ల క్రమబద్ధీకరణ కూడా అమలుకు నోచుకోలేదన్నారు. హైదరాబాద్ నగరానికి తలమానికం లాగా ఉన్న హైటెక్ సిటీ ప్రాంతంలో మహిళలకు ,ఐటి ఉద్యోగులకు రక్షణ కరువైంది.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అపారమైన అవకాశాలున్న అభివృద్ధి ఫలాలు ప్రజలకు దక్కకపోవడానికి కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలే కారణం

అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతము అవుతున్న సందర్భంలో వాటిని కాపాడి అనేక బస్తీల నిర్మాణము చేసి వేలాది మంది పేద ప్రజలకు నీడ కల్పించిన కామ్రేడ్ తాంద్ర కుమారు ఆశయ స్ఫూర్తితో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల వలస జీవుల బ్రతుకులు బాగుపడటానికి ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వం పరంగా అన్ని హక్కులు కల్పించే విధంగా , ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని,ఎల్లప్పుడు పేద ప్రజలకు వెన్నంటి ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్లు దండి వెంకట్,వనం సుధాకర్, వల్లెపు ఉపేందర్ రెడ్డి, కె.సుకన్య,వి. తుకారం నాయక్ యంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మైథం శెట్టి రమేష్,ఎంసిపిఐ యు మియాపూర్ డివిజన్ కార్యదర్శి, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.దశరథ్ నాయక్,రాష్ట్ర కమిటీ సభ్యులు తాంద్ర కళావతి,అంగడి పుష్ప,పల్లె మురళి,జిల్లా కమిటీ సభ్యులు ఎల్ రాజు ,మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు కె రాజు ,విమల,లలిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**రూ.8 లక్షల విలువైన మత్తు పదార్థాలు, బైక్ స్వాధీనం**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** నిషేధిత మత్తు పదార్థాలు రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను డీటీఎఫ్, శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వారివద్ద నుంచి రూ.8 లక్షల విలువైన మత్తుపదార్థాలు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.దీనికి సంబంధించిన వివరాలు శేరిలింగంపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు.దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...రాజస్థాన్ కు చెందిన నిలేష్,మనీష్ లు బాలానగర్ లోని పతే నగర్ లో నివాసం ఉంటున్నారు. వీరు ఈజీ మనీ కోసం మత్తుపదార్థాల రవాణా దందాకు పాల్పడుతున్నారు. అయితే గురువారం ఉదయం విప్రో సర్కిల్ వద్ద తనిఖీలు చేస్తుండగా అనుమానస్పద స్థితిలో కనిపించిన నిలేశ్, మనీష్ లను అదుపులోకి తీసుకొని విచారించగా వారివద్ద 60 గ్రా గంజాయి, 20 గ్రా చరస్ పట్టుబడింది. దీంతో పాటు వారి ఇండ్లలో సోదా చేయగా 1 కిలో పైన ఉన్న గంజాయి,50 గ్రా చరస్ దొరికింది. మార్కెట్లో దీని విలువ సుమారు రూ.8 లక్షల పైన ఉంటుందన్నారు.మత్తు పదార్థాలతో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడుల్లో డీఎఫ్ డీ సీఐ ప్రవీణ్ కుమార్, శేరిలింగంపల్లి ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్ గౌడ్,శ్రీశాంత్ రెడ్డి, శ్రీనివాస్,యాదయ్య,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరువిశాలభారతి :** శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని శ్రీ మహంకాళి దేవాలయం, నందిగామ గ్రామంలో ఏర్పాటు చేసిన దేవీ మండపాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ సపాన దేవ్, ప్రకాష్ రావు, మాణిక్ ప్రభు, వినోద్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ కి చిక్కిన టౌన్ ప్లానింగ్ అధికారిని

**హయత్ నగర్ ,విశాలభారతి:** నగరం విస్తారిస్తూ విశ్వ నగరం గా మారుతుందని పలు వేదికల్లో గొప్పలు చెప్పుతూ మైక్ లో ఊదరకొడుతారు..గత కొన్నేళ్ల క్రితం మునిసిపల్ ఐ టీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గ్రామ పంచాయతీ స్థాయి నుంచి అర్బన్ లో ఉండే జీహెచ్ ఎంసీ వరకు ఎలాంటి అవినీతి ఆరోపణలు వస్తే ఉపేక్షించేది లేదంటూ, సామాన్యుడు రూపాయి రూపాయి కూడబెట్టి సొంత ఇంటి కళ నిజం కోసం నిర్మాణ అనుమతి కోసం అర్జీ పెట్టుకుంటే పక్షం రోజుల్లో అనుమతి మంజూరు చేయాలని కొత్త చట్టం చేశారు కేటీఆర్. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా అధికారుల్లో ఆశ చావక అర్థం లేని కొరివి పెడుతున్న అమాయకులను బెదిరిస్తు వాళ్ళు ఆశించింది ఇచ్చే వరకు చుక్కలుచుపుతున్నారు.ఈ నేపథ్యంలో హయత్నగర్ జీహెచ్ ఎంసీ పరిధిలో గుర్రంగూడా లో ఓ ఇంటి నిర్మాణం కోసం సర్కిల్ కార్యాలయం లో అనుమతి కోసం అర్జీ పెట్టుకున్న జక్కిడి సుధాకర్ రెడ్డి. గత మూడు నెలలుగా అధికారుల చుట్టు ప్రదక్షణాలు చేసిన అనుమతి ఇవ్వకపోగా, వివిధ కారణాలతో కృత్రిమ సమస్యలు సృష్టిస్తూ మానసిక ఇబ్బదులకు గురించేశారు. సదరు వ్యక్తి విషయం అర్థంకాక టౌన్ ప్లానింగ్





సూపర్ వైజర్ ఉమా ప్రవర్తన పట్ల అనుమానం తో పొరుగు సేవల సిబ్బంది చైన్ మెన్ లక్షణ్ ను సంప్రదించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అధికారుల కు చేయి తడపందే ఇంటి నిర్మాణ అనుమతి వస్తాయా, "జర మేడం ను చూసుకో రాదే.. అంటూ లక్షణ "ఉచిత సలహా ఇచ్చాడు.జక్కి సుధాకర్ రెడ్డి కి అర్థం కాక అన్న జర అంటే మీ పరభాషా లో ఏమిటీ దాని అర్థం అని అడుగగా ఏముందే కేవలం రెండు లక్షలు మాత్రమే సమర్పించో అనగానే సదరు వ్యక్తి ఆవకయ్యారు. చేసేదేమి లేక బాధ్యత గల పౌరుడిగా అవినీతిని ప్రోత్సహించికుండా ఏసీబీ ని ఆశ్రయించి వాస్తవాలు వెల్లడించారు.

పిర్యాదును స్వీకరించిన ఏసీబీ డీ ఎస్పీ మాజీత్ అలీ. పక్కా వ్యూహం తో ఏసీబీ అధికారులు హయత్నగర్ గీ హెచ్ ఎంసి సెక్షన్ లో టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ ఉమా నగదు తీసుకుంటూ ఏసీబీ కి రెడ్ హ్యాండ్ గా దొరికిన టీపీఎస్ ఉమాదేవి,లక్ష్మణ్. సంఘటన స్థలం లో ఏసీబీ అధికారులు పంచనామా నిర్వహించి నగదును స్వాదినం చేసుకోవడం తో పాటు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.అనంతరం అదుపులోకి తీసున్న ఇద్దర్ని ఏసీబీ కోర్టు ఒకటవ అదనపు న్యాయ మూర్తి ముందుకు హాజరు పరుష్టమని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ వివరించారు..

# మా మద్దతు ఎల్లప్పుడూ సుధీర్ రెడ్డికే..

- **ఎమ్మెల్యే 'దేవి రెడ్డి' కి హామీ ఇచ్చిన 'హరిణి వనస్థలి' వాకర్స్**
- **మార్నింగ్ వాక్‌లో పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వాకర్లు**
- **మరోసారి ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తానన్న ఎమ్మెల్యే**

**ఎల్బీనగర్, విశాల భారతి:** 'మా మద్దతు ఎల్లప్పుడూ మీకే ఉంటుంది' అని మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హరిణి వనస్థలిలోని వాకర్స్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి హామీ ఇచ్చారు. గురువారం ఉదయం సుధీర్ రెడ్డి మార్నింగ్ వాక్‌లో భాగంగా వాకర్లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఒకసారి సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వాకర్స్ పార్కులో పలు అభివృద్ధి ప్రతిపాదనలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రస్తుతం ఉన్న యోగా షెడ్డు విస్తరించాలని, ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ వాకింగ్ ట్రాక్ లో తానే వేయించానని, అదనపు షెడ్డు నిర్మాణం కూడా త్వరలోనే చేపడతానని హామీ ఇచ్చారు. అలాగే ఓపెన్ జిమ్స్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్క్ లో కొన్ని స్థలాలను తప్పుడు పత్రాలు సృష్టించి కొందరు దళారులు అమ్ముకున్నారని, వారిపై జాగ్రత్తగా ఉండాలని, కొని మోసపోవొద్దు అని వాకర్స్కు తెలిపారు. ఇది మనందరి పార్క్ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నియోజక వర్గ పరిధిలో కొన్ని చెరువులను కూడా పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని





తెలిపారు. ఎస్టీపీ ప్లాంట్స్ నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఆనంద్ నగర్ చౌరస్తా వద్ద ఒక కొత్త ఫ్లై ఓవర్ నిర్మిస్తే ట్రాఫిక్ నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుందన్నారు. అందుకే తనను మరోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు జగదీశ్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, అశోక్ యాదవ్, భాస్కర్ యాదవ్, రాకేశ్ మరియు వాకర్స్ మెంబర్స్ విక్రమ్ రెడ్డి, విద్యాసాగర్ రావు, ఉపేందర్ రావ్, కృష్ణ గౌడ్, భిక్షపతి యాదవ్, మహేందర్ రెడ్డి, నరేందర్ గుప్తా, మల్లేష్, గోపి నాయక్, జగన్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# శాండ్విక్ పరిశ్రమలో సిఐటియు ఘన విజయం

- ఈ విజయం సాండ్విక్ కార్మికులకు అంకితం
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమలో గురువారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు హెచ్ఎంఎస్ పై 106 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించింది. పరిశ్రమలో మొత్తం 194 ఓట్లకుగాను 192 ఓట్లు పోలైయ్యాయి. అందులో 149 ఓట్లు సిఐటియుకు రాగా, 43 ఓట్లు హెచ్ఎంఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా కార్మికులు పరిశ్రమ ముందు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ పరిశ్రమలో జరిగిన యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో చుక్క గుర్తుకు ఓటు వేసి 106 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించిన కార్మికులందరికీ విప్లవ అభినందనలు తెలిపారు. శాండ్విక్ పరిశ్రమ కార్మిక వర్గానికి రాష్ట్రంలో పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలో ఒక మంచి గుర్తింపు ఉందని, రాష్ట్రంలోనే ఒక ఆదర్శ యూనియన్ గా చారిత్రాత్మక వేతన ఒప్పందాలతో కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం సిఐటియు పనిచేస్తుందని చెప్పారు. కానీ కొంతమంది యాజమాన్యంతో కుమ్మక్కై పోటీ యూనియన్ ని స్థాపించారని, వారి ఎత్తుగడ లు, మోసపూరిత మాటలను కార్మికులు నమ్మకుండా భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. వారందరికీ భవిష్యత్తులో జరిగే వేతన ఒప్పందాలలో యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చి మరిన్ని చారిత్రాత్మకమైన ఒప్పందాలు, సంక్షేమం కోసం పనిచేస్తామన్నారు. ఈ విజయం ప్రత్యర్థులకు ఒక గుణపాఠం కావాలని, వారి ఆరోపణలు అవాస్తవమని కార్మికులు గుర్తించారని, కార్మికులు ఎర్రజెండా పక్షాన ఉన్నారన్నటానికి ఇదే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు మల్లేశం, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, సిఐటియు జిల్లా నాయకత్వం సాయిలు, నరసింహారెడ్డి, రాజయ్య, వాజిద్ అలీ, యూనియన్ ప్రధాన కార్యదర్శి మనోహర్, వివిధ పరిశ్రమల సిఐటియు కార్మిక నాయకులు, కార్మికులు సాండ్విక్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నందీశ్వర్ గౌడ్.. చిల్లర రాజకీయాలొద్దు

- గజం భూమి ఆక్రమణకు గురైనట్టు నిరూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధం
- ఎన్నికల కోసం దేవాలయ భూములపై రాజకీయాలా ?
- మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి:** మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హితవు పలికారు. అమీన్ పూర్ శ్రీ బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ భూములకు సంబంధించి నిరాధార ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ స్థాయికి తగదని ఆయన హెచ్చరించారు. గజం భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని అన్నారు. గురువారం ఉదయం బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రసిద్ధ సేవ క్షేత్రంగా విరాజుల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సీఎం కేసీఆర్, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో తీసుకుని వెళుతున్నామని, దేవాలయానికి సంబంధించిన భూములు అన్నింటిని సర్వే చేయించి ప్రహరీ గోడ నిర్మిస్తున్నామని తెలిపారు. దీంతో పాటు అన్ని కుల సంఘాల విజ్ఞప్తి మేరకు గుట్టపైన స్థలాలు కేటాయించి ఫంక్షన్ హాల్లు నిర్మించే గురుతర బాధ్యత ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు వస్తున్నాయని ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ నిరాధార ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. దేవుడి భూములపై రాజకీయాలు చేయడం ఎవరికి సరికాదన్నారు. ప్రజల అభిమానాన్ని పొందాలంటే ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. భవిష్యత్తులోనూ ఇదే వైఖరిని కొనసాగిస్తే ప్రజలు తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓట్ల పండుగొచ్చిందని మురిసిపోకు

ఒక్కొక్క ఓటును ఒడిసి పడదాం.
నియంత పాలనను చీల్చి చెండాడుదాం.
కార్మికుల కర్షకుల కన్నీళ్లు తుడుదాం.
నిరుద్యోగులందరికీ అండగా నిలుద్దాం.
విద్యా వైద్యాన్ని అంగట్లోంచి తెద్దాం.
కూడు గూడు ఉపాధి హక్కుగా పొందుదాం.
ప్రభుత్వ ఖజానా పైసల లెక్క అడుగుదాం.
అందులో మన వాటేదో చెప్ప మందాం.
ప్రాజెక్టుల పేరుతో దోచింది అడుగుదాం.
సంక్షేమ పథకాలతో మింగింది అడుగుదాం.
కుబేరుల బ్యాంకుల్లో దాచింది అడుగుదాం.
కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టింది
అడుగుదాం
పేద ప్రజల సంక్షేమానికి ఇచ్చింది అడుగుదాం.
ఆఖరికి మిగిల్న అప్పు ఎంతో అడుగుదాం.
దొర కుటుంబం ఎట్లా బాగుపడ్డది అడుగుదాం.
మన బతుకుల్లో మార్పు ఏమిటో అడుగుదాం.
సమయం ఇప్పుడు వచ్చింది సక్కగా చేద్దాం!
ఈ కుటుంబ పాలనను అంతం చేద్దాం!!

- వై . గీత మహేందర్ వికారాబాద్




# ఆరోగ్యకర జీవనానికి యోగ

**గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న రూ ఎడ్యుకేషన్ చైర్మెన్ రమేష్ పర్తాని**

**పటాన్చెరు విశాలభారతి:** సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేందుకు, ఆరోగ్యకరమైన జీవనానికి స్వచ్ఛమైన యోగా జీవితం గడపడం మంచిదని రూ ఎడ్యుకేషన్ చైర్మన్ రమేష్ పర్తాని అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో యోగా ద్వారా మానసిక ఆరోగ్యం (మెంటల్ వెల్నెస్ యోగిక్ వే) అ విశాల భారతినే అంశంపై ఆయన గురువారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆరోగ్యాన్ని సాధించడానికి ఒకరి ఉద్దేశం, చర్యలు, భావోద్వేగాలు, ఆలోచనలను శుద్ధి చేయడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. మానవ శరీరం ఇంజనీరింగ్ గురించి చెబుతూ, ఇది 140 సంవత్సరాల సౌకర్యవంతమైన జీవిత కాలం కోసం నిర్మితమైందని, అయినప్పటికీ సగటు వయస్సు 70 ఏళ్లు మాత్రమేనన్నారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పేలవమైన నీటి నాణ్యత, కలుషితమైన గాలి, నిశ్చల జీవనశైలి ద్వారా శరీరాన్ని దుర్వినియోగం చేయడం వల్ల క్రమంగా అది శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. ఎప్పుడు మాట్లాడాలో, మరెప్పుడు మౌనంగా ఉండాలో తెలుసుకుని వ్యవహరించాలని విద్యార్థులకు ఆయన హితవు పలికారు. నిశ్శబ్దం యొక్క శక్తిని ప్రస్తావిస్తూ, ఇతరులను సానుకూలంగా ప్రభావితం చేయడానికి ప్రసంగాన్ని ఒక వనరుగా ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను రమేష్ నొక్కిచెప్పారు. ఆరోగ్యానికి సంబంధించిన మూడవ అంశం, భావోద్వేగాల శుద్ధీకరణ అని, దీనిని 'భావ శుద్ధి' అని కూడా అంటారని, భావోద్వేగాలు చర్యలను ఎలా ప్రభావితం చేస్తాయో ఆయన వివరించారు. కోపాన్ని నియంత్రించుకోవడం, క్షమాపణను స్వీకరించడం అవశ్యమని, విధ్వంసక ప్రవర్తనకు దారితీసే అనియంత్రిత భావోద్వేగాలకు లోనుకాకూడదని హెచ్చరించారు. అదే సమయంలో సానుకూల మనస్తత్వాన్ని కొనసాగించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. సమస్యలను సానుకూలంగా మలచుకుని, వైఫల్యాల నుంచి నేర్చుకోవాలని, అవకాశాలపై దృష్టి పెట్టాలని, వివిధ ప్రతికూల పరిస్థితులలో కూడా సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని రమేష్ పక్తాని సూచించారు.

ఆరోగ్యం, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన విలువైన అంతర్దృష్టులను అందించిన రమేష్ కు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ దుర్గేష్ నందనీ కృతజ్ఞతలు తెలియజేశారు.

**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఎస్ మార్ట్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు.**






# ఘనంగా వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

**బోడుప్పల్,విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్) జన్మదిన వేడుకలు గురువారం బోడుప్పల్ లోని బొమ్మక్ గంగయ్య ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సెక్రెటరీ జలగం శరత్ గౌడ్. వజ్రేష్ యాదవ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ వర్ధన్ రెడ్డి. మేడ్చల్ జనరల్ సెక్రెటరీ ప్రశాంత్. ఐవైసీ నాయకులు మల్లికార్జున్ రెడ్డి. జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గణేష్ నాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు .కార్యకర్తలు. యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ సాధించిన

# ఓయూ పూర్వ విద్యార్థులు




**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు డాక్టర్ గాజుల ప్రభాకర్, డాక్టర్ పాపతోటి నరేంద్ర కుమార్ లు మరో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్ట్ సాధించారు. బ్యాక్టీరియా మెటబొలైట్ నుండి బయో పెస్టిసైడ్ తయారుచేసి, కెమికల్ పెస్టిసైడ్ కన్నా త్వరగా, మెరుగ్గా పనిచేసే విధంగా తయారు చేయుటకు వారు రూపొందించిన ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఐ.ఎఫ్.సి.ఐ ( ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) వెంచర్ క్యాపిటల్ స్కీం కింద ఎంపిక చేసి రూ 30 లక్షలు గ్రాంట్ ను మంజూరు చేసింది. వివిధ దశలలో వారి ప్రతిభను ప్రదర్శించి విజయవంతంగా ప్రాజెక్టు గ్రాంట్ ను సాధించారు. రెండు తెలుగు రాష్ట్రాల తరపున గ్రాంట్ కి ఎంపికైన ఏకైక ప్రాజెక్టుగా ఈ ప్రాజెక్టు నిలవడం విశేషం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మహబూబాబాద్ జిల్లాలో మారుమూల గ్రామాలైన డోర్నకల్ మరియు నెల్లికుదురు మండలం శ్రీరామగిరి నుండి వచ్చి వ్యవసాయ రంగంలో మెరుగైన ఫలితాలు సాధించడానికి అనేక పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కెమికల్ పెస్టిసైడ్ వాడటం వలన మానవులు అనేక రకాల ఆరోగ్య సమస్యలు మరియు క్యాన్సర్ బారిన పడుతున్నారు. అంతేకాకుండా వాటి వల్ల పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతోంది. కావున కెమికల్ పెస్టిసైడ్ ల వాడకం నిర్మూలించి బయోపిస్టిసైడ్స్ వాడటం వలన పైన పేర్కొన్న ఆరోగ్య సమస్యలను అధిగమించి మెరుగ్గా పనిచేసే ఎకో ఫ్రెండ్లీ ప్రోడక్ట్ ను తయారు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం వీరు మిర్చి మరియు మామిడి పంటలపై తీవ్ర ప్రభావం చూపించే నల్ల పురుగును నిర్మూలించేందుకు చేసిన ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వ సంస్థ అందించే 50 లక్షల బయో టెక్నాలజీ ఇగ్నిషన్ గ్రాంట్ (BIRACBIG)కి ఎంపికై పరిశోధనలు చేస్తుండటం గమనార్హం. గతంలో కూడా వీరు కేంద్ర ప్రభుత్వ సంస్థ అందించే ప్రాజెక్ట్ గ్రాంట్ లకు ఎంపికై విజయవంతంగా పూర్తి చేశారు. డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రస్తుతం థాయిలాండ్ సురనరీ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ క్రాఫ్ ప్రొడక్షన్ లో పోస్ట్ డాక్టరల్ గా చేస్తుండగా, డాక్టర్ గాజుల ప్రభాకర్ శ్రీ జీ. పి. అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థని స్థాపించి అనేక రకాల వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వీరు చేసిన పరిశోధనలు 25కి పైగా జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితం అయినాయి. వీటితో పాటు ఇప్పటివరకు 5 పుస్తకాలను ప్రచురించడంతో పాటు, 6 పేటెంట్లను కూడా పొందారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సహకారం లభిస్తే రైతులకు ఉపయోగపడే మరిన్ని పరిశోధనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వీరు తెలిపారు. వీరికి పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తు సత్కరించారు.




# బోధనేతర సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**సందడిగా బతుకమ్మ సంబరాలు, దాండియా ఆడిన మహిళ ఉద్యోగులు**

**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ ఉత్సవాలు గురువారం ఓయూలో మూడు బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో పరిపాలనా భవన ఆవరణలో నిర్వహించారు. మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడారు. ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ వీసీ ప్రో. రవీందర్ మాట్లాడుతూ. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బతుకమ్మ ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కించుకుందని అన్నారు. బతుకమ్మ పండుగ వచ్చిందంటో తెలంగాణలోని అక్కాచెల్లెల్ల ఆనందానికి హద్దే ఉండదని చెప్పారు. బతుకమ్మ, దసరా పండుగ వచ్చిందంటే ఊళ్లల్లో ఉండే ఉత్సాహమే వేరన్న బాల్యంలో ఊళ్లో జరిగే బతుకమ్మ పండుగకు మిత్రులతో కలిసి చేసే హడావుడిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉద్యోగులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ఎస్బీఐ మేనేజర్ శివంగి కుమార్, ఓయూ మహిళా కమిటీ నుంచి ప్రణీత, హైమావతి, ప్రీతి తివారి, వరలక్ష్మి, స్వాతి రెడ్డి, సుధ పాల్గొన్నారు. ఎన్జీఓస్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్ల నాయకులు బియ్యాని జ్ఞానేశ్వర్, రవి, నాగరాజా రావు,విజయ్ కుమార్, శివ శంకర్, నాగరాజరావు, రవి, అక్బర్ బేగ్ మహిళ ఉద్యోగులు,సిబ్బంది భారీగా తరలివచ్చారు.

బతుకమ్మ సంబరాలతో పాటుగా దాండియా తో సందడి చేశారు.

# కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖాజాగూడ సాయి ఐశ్వర్య లేఔట్ లోని శ్రీ ముత్యాలమ్మ వారి దేవాలయంలో కొమిరిశెట్టి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం 5వ రోజు సందర్భంగా అమ్మ వారు శ్రీ మహా చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ మేరకు స్థానికులు,భక్తులు,పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సాయిబాబా మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దసరా పండుగ సందర్భంగా ఈసారి కూడా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన ఆకాంక్షించారు.

# శిల్పారామం లో దసరా ఉత్సవాలు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న అల్ ఇండియా సారీ మేళ, బతుకమ్మ,దసరా ఉత్సవాలు చాల సందడిగా సాగుతున్నాయి.గురువారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో అలరించాయి. డాక్టర్ రమాదేవి శిష్య బృందం కూచిపూడి నృత్యంలో గేమ్ గణపతిమ్,దేవా దేవం భజే, మామవుతూ శ్రీ సరస్వతి, భజరే గోపాలం,తరంగం అంశాలను ప్రదర్శించారు. సంధ్య రాజు శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. ఝేమ్ ఝేమ్, రామాయణ శబ్దం,తిల్లాన మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.



# రెడ్లపై బహుజనుడు పోటీ

**ప్రజలు ఆశీర్వదించాలి.. వట్టె జానయ్య యాదవ్**

**సూర్యాపేట, విశాలభారతి:** రెడ్ల పై సూర్యాపేటలో బహుజనుడు పోటీ చేయడం ప్రజలు గర్వించదగ్గ విషయమని సూర్యాపేట బిఎస్పి అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బహుజన బిడ్డను గెలిపించడానికి ప్రతి ఒక్కరు రాత్రింబవళ్లు కష్టపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరూ దీవించాలని కోరారు. అగ్రవర్ణాలు బహుజను లను అనగదొక్కడానికి సూర్యాపేటలో ప్రయత్నం చేస్తున్నారని ,ప్రజలందరూ గమనించాలని వేడుకున్నారు. ప్రజా బలం ముందు ధన బలం పని చేయదన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసి ప్రయాణికుల మన్ననలను పొందాలి

**ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత.**



**మేడిపల్లి,విశాలభారతి:** ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి ప్రయాణికుల మన్ననలను పొందటతోపాటు సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో టార్గెట్ కు మించి ఎక్కువ ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు, ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన మెయింటెనెన్స్ సిబ్బంది, సూపర్ వైజర్లకు ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా విభాగాలకు చెందిన ఉద్యోగులను శాలువాలతో సన్మానించి నగదు పురస్కారాలతో పాటు ప్రగతి చక్ర అవార్డు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆర్టీసీ సంస్థపై ప్రయాణికులకు మరింత నమ్మకం కలిగించేలా విధినిర్వాహణ ఉండాలని సూచించారు. ఉద్యోగులు తమ పనితీరు, ఆదాయం పెంపొందించడంలో పోటితత్వం పెరగాలని తెలిపారు. ఆర్టీసీలో ప్రవేశపెట్టిన గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ 100 రోజుల ప్రోగ్రామ్ ను విజయవంతం చేయటం ద్వారా సత్ఫలితాలు వస్తాయన్నారు. విధి నిర్వహణలో డ్రైవర్ లు సెల్ ఫోను మాట్లాడకుండా విధులు నిర్వహించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా 30 మంది డ్రైవర్, కండక్టర్, మెకానిక్ సిబ్బందికి ప్రగతి చక్ర అవార్డులను అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ (ఫైనాన్స్) ఎన్ అశోక్ కుమార్, ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు శ్రీనివాస్, మహాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ కట్టడాలను కూల్చడంలో అధికారులు విఫలం

- నోటీసులకే పరిమితమైన అధికారులు.
- పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న అక్రమ కట్టడాలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు



**అల్వాల్ విశాల భారతి :** అల్వాల్ సుభాష్ నగర్ చౌరస్తా, భూదేవి నగర్, ఖనాజిగూడ, వెంకటాపూరం, ఓల్డ్ అల్వాల్, జొన్న బండ, మున్సిపాలిటీ పరిధిలో ఎన్నో అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. అక్రమ కట్టడాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పనితీరును చూసి స్థానిక ప్రజలందరూ నివ్వెరపోతున్నారు. ఈ అధికారులు ఉన్నవాళ్లకు ఉడిగం చేయడానికే విధులు నిర్వహిస్తున్నారా పేదల పైన చర్యలు తీసుకోవాలి అంటే ఎలాంటి నోటీసులతోటి సంబంధం లేకుండా నిర్దాక్షిణ్యంగా డిమాలిష్ చేస్తారు. అదే కొద్దిగా రాజకీయంగా డబ్బులపరంగా ఉన్న వారి జోలికి అధికారులు వెళ్ళటం లేదు. అధికారులు ఎవరికోసం విధులు నిర్వహిస్తున్నారు అని స్థానిక ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ వేతనాలు తీసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అక్రమ కట్టడాలపై ఎందుకు ఈ నిర్లక్ష్యమని ప్రభుత్వ వేతనాలు తీసుకుంటున్నది సరిపోక అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నందుకు అక్రమ కట్టడాల యజమానులు ఏమైనా అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నారా అని స్థానిక ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి అక్రమ కట్టడాలు ఏవైతే ఉన్నాయో వాటిని గుర్తించి ప్రభుత్వానికి అండగా నిలబడి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాల్సిన బాధ్యత తీసుకొని బాధ్యతాయుతమైన ఉద్యోగం చిన్న పెద్ద అని తేడా లేకుండా అందరినీ సమానంగా చూస్తూ ప్రభుత్వ అధికారులు ప్రజలందరికీ సుపరిపాలన అందించాలని వేడుకుంటున్నారు.

# న్యాయాన్ని నిర్బంధించలేరు


- అక్రమ కేసులు ఎన్ని పెట్టిన న్యాయానికి ఉరితాళ్ళు వేయలేరు,
- ఆర్థిక నేరగాళ్లు ఆరుబయటా - అభివృద్ధి ప్రధాత జైల్లోనా ?
- తలారి శ్రీనివాసరావు



**సికింద్రాబాద్,విశాలభారతి:** ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట గురువారం చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు ,పరిశోధన విద్యార్థి తలారి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు కు మద్దతుగా " న్యాయాన్ని నిర్బంధించ లేరని " విన్నూత రీతిలో ఉరితాళ్ల తో నిరసన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో చీకటి రోజులు అలుముకున్నాయని, పూర్తి మెజారిటీ ఇచ్చింది మెరుగైన పాలన కోసం కానీ హత్య రాజకీయలు అక్రమంగా కేసులు పెట్టడం కోసం కాదన్నారు. చంద్రబాబు నాయుడు నూతన హైదరాబాద్ కు పునాధులు వేసి, హైదరాబాద్ కేంద్రంగా ఐటీ విప్లవనికి శ్రీకారం చుట్టి ఉపాధి కల్పన కోసం బాటలు వేసిన బాటసారి అని, నాటి అయిన దూర దృష్టితోనే హైదరాబాద్ ఆర్థిక ,ఉపాధి రాజధాని గా విలసిల్లుతుందున్నారు. ఇక్కడ పెట్టుబడుల కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాలకులను ఒప్పించి, మెప్పించిన పరిపాలనా దక్షుడు అన్నారు.

చంద్రబాబు నాయుడు ఆరోగ్య, వయస్సు రీత్యా రాష్ట్రపతి అయినను విడుదల చేసేందుకు చొరవ చూపాలని, ఎన్నో రోజులు వ్యవస్థలను తమ ఆధీనంలో ఉంచుకోలేరని "ఆర్థిక నేరస్తులే అభివృద్ధి ప్రధాతకు దోషిగా " చిత్రీకరిస్తున్నారని, చూపించడానికి చేస్తున్న ప్రయత్నాలు హాస్యాస్పదంగా ఉందన్నారు.చంద్రబాబు నాయుడు విడుదల కోసం ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాలు ఎదురు చూస్తున్నాయి అన్నారు. లోకేష్ నేడు తాత, తండ్రి మార్గంలో ప్రయాణిస్తు ఎంతో పరిణితి చెందారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత బండి.మురళీ కృష్ణ, తెలంగాణ క్రీడా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మట్టపల్లి. సతీష్ గౌడ్, ఎల్ ఎస్ ఓ అధ్యక్షుడు అశోక్ నాయక్, నరేందర్ రాథోడ్, ఎస్సి సెల్ నేత,చప్పిడి గోపయ్య,టి.నాగరాజు, విష్ణు పీజీ, పీహెచ్డీ విద్యార్థులు, బాబు అభిమానులు ప్రవీణ్, రాము, పాల్గొన్నారు.

# బీఫామ్ అందుకున్న 'కడియం'



**జఫర్ గడ్, విశాల భారతి :** భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు గులాబీ దళపతి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా గురువారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి బీఫామ్ అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కడియం శ్రీహరికి బీఫామ్ ఇవ్వడంతో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు..కొన్ని వర్గాల వారి అనుమానాలు పటాపంచాలు అయ్యాయి. ఈ సందర్భంగా కడియం శ్రీహరి సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# దసరా పండుగకు సొంత ఊరికి వెళ్తున్నారా జాగ్రత్త..

## విలువైన వస్తువులను తీసుకెళ్లండి




**మేడిపల్లి,విశాలభారతి:** దసరా పండుగ కు స్వంత గ్రామాలకువెళుతున్నారా తస్మాత్ జాగ్రత్త అంటున్నారు మేడిపల్లి సీఐ సైదులు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు ఇంటికి తాళాలు వేసి వారి యొక్క స్వంత గ్రామాలకు వెళ్తుంటారు.. స్కూళ్లకు సెలవులు ఉన్నందువల్ల తల్లిదండ్రులు, పిల్లలు, కుటుంబ సభ్యులు కలిసి విహారయాత్రలకు వెళ్తుంటారు... కనుక మీరు ఊరికి వెళ్ళేటప్పుడు మీ ఇంట్లోని విలువైన వస్తువులను, బంగారం, డబ్బులను మీ వెంట తీసుకుని వెళ్ళాలి లేదా బ్యాంకు లాకర్ లో దాచి వెళ్ళాలి లేదా ఇంట్లో ఎవరినైనా ఉంచి వెళ్ళగలరన్నారు.మీ ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని, మీ ఫోన్లో మీ ఇంటిని ఒక కంట కనిపెడుతూ ఉండాలన్నారు. ఆర్టీసీ లేదా ఇతర పబ్లిక్ రవాణా మార్గాల్లో ప్రయాణించే వారు తప్పనిసరిగా తమ విలువైన వస్తులను జాగ్రత్త చేసుకోగలరు. ఇట్టి సూచనలను పాటించి విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకోవాలని సూచించారు.



# ఎన్నికలొస్తేనే కాంగ్రెస్ బీజేపీకి ప్రజలు గుర్తుకు వస్తారు

- 50ఏళ్ళ కాంగ్రెస్ హయాంలో ఏం చేసిందో చెప్పాలని సవాల్
- మొండా మార్కెట్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం
- అభివృద్ధిని చూడండి... అభ్యర్థిని ఆశీర్వదించండి

**సికింద్రాబాద్,విశాలభారతి:** ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్, బిజేపీ పార్టీలకు ప్రజలు గుర్తుకొస్తారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏద్దేవా చేశారు. సనత్ నగర్ నియోజకవర్గం లో ఎన్నికల ప్రచార శంఖారావాన్ని ప్రారంభించారు. స్థానిక మొండా మార్కెట్ డివిజన్ లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కాగా గతంలో ముఖ్యమంత్రి, మంత్రులుగా ఉండి ఎలాంటి అభివృద్ధి చేశారో ప్రజలు గమనించాలని సూచించారు. ఐతే కెసిఆర్ హయాంలో లో ఎటువంటి అభివృద్ధి జరిగింది ఎన్ని సంక్షేమ పథకాలు అందిచ్చారో మరిచిపోవద్దని, గుర్తు చేశారు. పోలింగ్ బూత్ కు వెళ్లేముందు ఓటర్లు ఆలోచన చేయాలని స్పష్టం చేశారు.కాంగ్రెస్ 50ఏళ్ళు పాలించి ఎం అభివృద్ధి చేసింది, ఎంత మందికి ఆసరగా నిలిచిందని ప్రశ్నించారు..తెలంగాణ రాష్ట్రము సిద్ధించాక కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధి కి దోహద పడ్డాయాని వివరించారు.కేవలం తొమ్మిదిన్నర సంవత్సరాలలో కెసిఆర్, భారత రాష్ట్ర సమితి ఎం సాధించామో చేసి చూపెట్టామన్నారు. అభివృద్ధి కి ప్రజలు చూపెడుతున్న ఆదరణ చూస్తుంటే భారీ మెజారిటీతో గెలుపు కాయమని ఆశా భావం వ్యక్తం చేశారు. నియోజకవర్గం లో అన్ని డివిజన్ లో పాదయాత్ర చేసి ఓటర్ల ను చైతన్యము చేసి, మూడోసారి కెసిఆర్ ని సీఎం చేసేందుకు అందరు ఏకపక్షం గా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చారు.






# లెక్కకు మించిన నగదు అకౌంట్ ల సమాచారాన్ని అందించాలి

**జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**

**హైదరాబాద్,విశాలభారతి:** ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో అనుమానిత నగదు లావాదేవీలు, లెక్కకు మించిన నగదు అకౌంట్ ల సమాచారాన్ని ఎన్నికల నోడల్ ఆఫీసర్ అకౌంటింగ్ కు రోజువారీగా రిపోర్ట్ ద్వారా అందించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్ లో హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బ్యాంకులలో జరిగే డిజిటల్ లావాదేవీలలో అనుమానిత, లెక్కకు మించిన నగదు అకౌంట్ లపై నిఘా ఉంచి వాటి సమాచారాన్ని ప్రతి రోజు ఉదయం 10 గంటలలోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలని తెలిపారు. యు.పి.ఐ (గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే) ల ద్వారా ఎక్కువ అకౌంట్ లకు నగదు ట్రాన్స్ఫర్ అయ్యే అకౌంట్ లకు సంబంధించిన సమాచారాన్ని అందిచాలని తెలిపారు. ఏ.టి.ఎం లలో నగదు డిపాజిట్ చేయడానికి వినియోగించే వాహనాలకు ఆయా బ్యాంకులు తప్పనిసరిగా జి.పి.ఎస్ ను ఏర్పాటు చేసి వాహనాలను పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని అనుసరించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని, బ్యాంకు అధికారులు తరలిస్తున్న నగదు కు తప్పనిసరిగా డాక్యుమెంట్ లు, క్యూఆర్ కోడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ నగదుకు సంబంధించి రిసిప్ట్ లను తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.

డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... నగరంలో పట్టుబడుతున్న నగదును పరిశీలించి ఎటువంటి సమస్య లేనప్పుడు వాటిని వేగవంతంగా రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. అభ్యర్థుల తుది జాబితా నవంబర్ 13వ తేదీ నుండి 30వ తేదీ వరకు పోటీలో పాల్గొనే రాజకీయ పార్టీల అభ్యర్థుల అకౌంట్ నెంబర్లను సంబంధిత బ్యాంకులకు అందించడం ద్వారా వారి లావాదేవీలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. అభ్యర్థి, అభ్యర్థి సంబంధికుల అకౌంట్ల నగదు లావాదేవీలను అందించాలని తెలిపారు. పొలిటికల్ పార్టీలు ఒక లక్ష కు మించిన నగదు లావాదేవీల పై సమాచారం అందించాలని తెలిపారు. అన్ని బ్యాంకులు అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు డిపాజిట్ అయిన అకౌంట్ లు, రాజకీయ పార్టీల అకౌంట్ లపై సమచారాన్ని ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ శరత్ చంద్ర, అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య, ఐ.టీ అధికారులు మనీష, ఆర్.బి.ఐ మేనేజర్, హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనజర్లు పాల్గొన్నారు..



# త్రిపుర నూతన గవర్నమెంట్ కలిసిన బిజెపి నాయకులు

**అభినందనలు తెలిపిన బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ సూర్యనారాయణ శర్మ..**

**ముషీరాబాద్,విశాల భారతి:** బిజెపి సీనియర్ నాయకులు పార్టీ మాజీ అధ్యక్షులు నల్లు ఇంద్రసేనారెడ్డిని త్రిపుర గవర్నర్ గా నియమించారు.ఈ సందర్భంగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ నేతృతంలో గురువారం హైదరాబాదులోని బిజెపి స్టేట్ కార్యాలయంలో బిజెపి నాయకులతో కలిసి వెళ్లి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం సూర్యనారాయణ శర్మ మాట్లాడుతూ బీజేపీలో అంచలంచెలుగా ఎదుగుతూ ముఖ్యుడిగా నిలిచారని తెలిపారు. ఏబీవీపీ నుంచి విద్యార్థి రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆయన ఎమ్మెల్యేగా బిజెపి శాసనసభ పక్ష నేతగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బాబు సుబ్రహ్మణ్యం, గౌరీ శంకర్, సాయి యాదవ్,శేషసాయి, వంశీ, రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.




# హస్తం అధికారంలోకి వస్తేనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయి

**మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్.**



**బోడుప్పల్ ,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఆరు గ్యారెంటీల పథకాలను వివరిస్తూ చేపడుతున్న గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ సరస్వతి నగర్.. లక్ష్మినగర్.. ఉదయనగర్.. అశోకనగర్... నార్త్ అశోక్ నగర్,ఫిష్ బిల్డింగ్... భీంరెడ్డి నగర్... వినాయక నగర్... విజయపురి కాలనీ... పాదయాత్రను చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి అవినీతి కబ్జాలతో నియోజవర్గం పదేళ్లు వెనుకకు వెళ్లిందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, తోటకూర అజయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్, s.c సెల్ బీసీ సెల్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్తీ ప్రచారంలో లాస్య నందిత

**బతుకమ్మ వేడుకల్లు అక్క చెల్లెల్లు**



**కంటోన్మెంట్ ,విశాలభారతి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్నా ఏడవ వార్డ్ లో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గులాబి నేతలు.. రెండో రోజు ప్రచారం లో భాగంగా తిరుమల గిరి లో పలు బస్తిలు కాలనీ ల్లో ఇంటింటికి తిరుగు సీఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ బీఆర్ఎస్ కు వేసి గెలిపించాలని కంటోన్మెంట్ అధికార పార్టీ అభ్యర్థి లాస్య నందిత అన్నారు. ప్రచారం లో గులాబీ నేతలు కార్యకర్తలు జయహో సాయన్న అంటు బస్తిల్లో నినాదాలు చేశారు. ఎటు చూసిన గులాబీ జండాలే కనిపించడం తో పండగ వాతావరణం నెలకొన్నది. నిన్న అభ్యర్థి లాస్య నందిత పెద్ద కామేలా, నెహ్రు నగర్, సెంచరీ పార్క్, ఎల్ ఐ సి కాలనీ, గంగయ్య బస్తీ లో పాదయాత్ర నిర్వహించారు. దీనికి దోడుగా బీ ఆర్ ఎస్ సీనియర్ మహిళా నేత నివేదిత,మాజీ బోర్డు సభ్యులు భాగ్యశ్రీ కలిసి సీఎం కెసిఆర్ ఉన్నత వరకు అభివృద్ధి సంక్షేమానికి స్వర్ణ యుగం కొనసాగుతుందని, బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత ని గెలిపిస్తే సికింద్రాబాద్ కాన్యోన్మెంట్ లో జాటిలమైన సమస్యలకు పరిస్కారిస్తుందని జంట నాగరాల్లో ఉన్న సిఎన్టీ మరింత అభివృద్ధి చేస్తుందని నివేదిక స్పష్టం చేశారు.అలాగే మొన్న రాత్రి నాల్గొ వార్డు పికెట్ మైదానం లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్ నెత్రుత్వం లో ఏర్పాటు చేసిన వెడుల్లో ముఖ్యఅతిధిగా భారాసా అభ్యర్థి లాస్య నందిత పాల్గొన్నారు. స్థానికంగా వందలకొద్ది మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొని దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు నివేదిక లాస్య నందిత, నివేదిత బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ తాళం వేశారు.ఈ కార్యక్రమం లో కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు ప్యారసాని శ్యామకుమార్, ప్యారసాని భాగ్యశ్రీ,నళిని కిరణ్, సీనియర్ నేతలు నవీన్,సుధాకర్,విశ్వనాధ్, రాజు, ఏదో వార్డ్ అధ్యక్షులు తేజ్ పాల్, యస్వంత్ కుమార్, కంటోన్మెంట్ జాగృతి అధ్యక్షురాలు సరిత, అనురాధ,దుర్గా ప్రసాద్, చిన్న, పెరుమాల్, శత్రుమధు,కుర్మయ్య, రాజేష్ మధు,రాధిక ఇతరులు పాల్గొన్నారు.

